క్లుప్తంగా

దుర్గామాత ఆశీస్సులు కలగాలి



అమ్మవారిని దర్శించుకుంటున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శుక్రవారం కల్లూరు అర్బన్ 32వ వార్డు ముజఫర్‌నగర్‌లోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. నాయకులు నారాయణరెడ్డి, గోపినాథ్, తిరుపాల్, తిరుమలేష్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

అందరికీ మంచి చేకూరాలి



ఎస్వీ మోహన్ రెడ్డి

కర్నూలు (టౌన్): జిల్లా ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నా. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులంతా సుభిక్షంగా ఉండాలి. వ్యాపారులకు లాభదాయక వ్యాపారం జరిగి సంతోషంగా ఉండాలి. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు కలగాలి.

– ఎస్వీ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు

విజయాలు సిద్ధించాలి

కర్నూలు(సెంట్రల్): జిల్లా ప్రజలంతా దసరా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలి, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నా. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ సందర్భంగా రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబానికి విజయాలు వరించేలా దీవెనలు ఇవ్వాలని దుర్గామాతను కోరుకుంటున్నా.

– మంత్రి టీజీ భరత్

జగద్రక్షిణి.. విజయ ప్రదాయిని



సి.క్యాంప్ సెంటర్‌లో పూజా సామగ్రి విక్రయం



నూతన వాహనాలకు పూజలు చేయిస్తున్న దృశ్యం



నగరంలోని ఓ షాపింగ్‌మాల్‌లో దుస్తులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

నేడు విజయ దశమి

- జిల్లావ్యాప్తంగా శమీ వృక్ష పూజకు ఏర్పాట్లు
- కొనసాగనున్న సంప్రదాయ ఉత్సవాలు

కర్నూలు కల్చరల్: దసరా వచ్చిందంటే చాలు.. సరదాల సందడి మొదలవుతోంది. పది రోజుల పాటు పరమ పావనంగా ఈ పండుగను జరుపుకోవడం అనాదిగా వస్తోంది. అమ్మవారిని రోజుకో రీతిన అలంకరించి నైవేద్యాలు సమర్పిస్తాం. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు శమీ వృక్ష ప్రదర్శనలు చేస్తూ మొక్కలు చెల్లించుకుంటారు. చివరి మూడు రోజులైన దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి మరింత విశిష్టం. అమ్మవారి అనంత తత్వాన్ని కీర్తిస్తూ దసరా పండుగను జరుకుంటాం.

పండుగ ప్రాముఖ్యత

ఆశ్వయుజ శుద్ధ దశమి రోజు విజయ దశమిగా పిలుస్తారు. ఆ రోజు సాయంత్రం శక్తి స్వరూపిణిని ఆరాధిస్తే చేపట్టే కార్యాల్లో తప్పక విజయం చేకూరుతుందని విశ్వాసం. శ్రవణా నక్షత్రంతో కలిసిన దశమి తిథిని విజయ దశమిగా జరుపుకుంటాం. కొత్త విద్యలు నేర్చుకోవాలనుకునే వారు ఆ రోజు ప్రారంభిస్తే విశేష ఫలితం ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి. నవరాత్రుల అనంతరం పదోరోజు మహిషాసురమర్దిని అయిన దుర్గామాతను ఆరాధిస్తారు.

శమీ పూజతో లక్ష్మీదేవి సాక్షాత్కారం

దసరా రోజు మరో విశేషమైన కార్యం శమీ వృక్షాన్ని పూజించడం. శమీ వృక్షం అంటే జమ్మిచెట్టు. శమి అంటే శత్రువులిని, పాపాల్ని నశింపజేసేది అని అర్థం. దశమి రోజు సాయంత్రం శమీ వృక్షం/ సమిధకు ప్రదక్షిణ చేస్తే నవరాత్రుల పూజల్లో ఏవైనా తెలియక చేసే దోషాలు, తప్పులు ఉంటే పోతాయంటారు. దశమి రోజున జమ్మి చెట్టును పూజించడం వల్ల లక్ష్మీ దేవి ప్రసన్నం అవుతుందని నమ్మకం.

అంబరాన్నంటనున్న దసరా సంబరాలు

జిల్లావ్యాప్తంగా విజయ దశమి రోజు సాయంత్రం ప్రజలందరూ అమ్మవారి ఆలయాలు, శమీ వృక్షాల వద్దకు చేరుకుని పూజలు చేస్తారు. జమ్మి చెట్టు చుట్టూ తొమ్మిది ప్రదక్షణలు చేస్తారు. శమీ పత్రాలను తల్లిదండ్రులకు, పెద్ద వారికి అందజేసి ఆశీర్వాదం తీసుకుంటారు. ఉమ్మడి జిల్లాలోని కర్నూలు, నంద్యాలతో పాటు, శ్రీశైలం, మహానంది, ఆదోని, నందవరం, డోన్, నందికొట్కూరు తదితర పాంత్రాల్లో విజయదశమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

రూ. కోట్లలో వ్యాపారం.. వ్యాపార వర్గాలకు ఆదాయం..

హిందువుల పండగల్లో అత్యంత ముఖ్యమైన పండగ దసరా కావడంతో ఈ పండుగకు చిన్న పెద్దా తేడా లేకుండా కొత్త వస్త్రాలు కొనుగోలు చేస్తారు. నూతన వస్త్రాలను ధరించి శమీ వృక్ష ప్రదర్శన చేయడంతో పాటు తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందడం ఆనవాయితీ. మరికొందరు ఇంటి ఆడపడుచులకు బంగారు ఆభరణాలను కొనుగోలు చేసి బహుకరిస్తుంటారు. కర్నూలు నగరంలోనే అన్ని రకాల కొనుగోళ్లతో రోజుకు రూ.3 కోట్ల ప్రకారం పదిరోజుల్లో రూ.30 కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగినట్లు వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. పండుగ ముందు రోజు పూలు, పండ్లు, మామిడాకులు, అరిటాకులు, పండుగ సరుకుల కొనుగోళ్లతో నగరంలోని పాత బస్టాండ్, పూలబజార్, పెద్దమార్కెట్, చిన్న మార్కెట్, మద్దూరు నగర్, సీక్యాంప్ రైతు బజార్, వీఆర్ కాలనీ ప్రాంతాలు కిటకిటలాడాయి. మరికొందరు పండగ వేళ నూతన వాహనాలు కొనుగోలు చేశారు. కార్లు, బైక్‌లు కొనుగోలు చేసి పూజలు చేయించారు.



చిదంబరావు వీధిలో కొలువు దీరిన దుర్గామాత



వెంకాయపల్లి ఎల్లమ్మ ఆలయంలో..



సత్యసాయి మందిరంలో..



కల్లూరు వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో..



లలితా పీఠంలో లలితా సుందర దేవి



నిమిషాంబ దేవి ఆలయంలో..

జయజయహే మహిషాసురమర్దిని



నన్నూరు సరస్వతీ దేవి ఆలయంలో..



కొత్తపేటలో పూజలందుకుంటున్న దుర్గమ్మ

కర్నూలు కల్చరల్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని ఆలయాల్లో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ఛండీ హోమాలు, రథోత్సవం, కలశాల ప్రదర్శన, పల్లకీ సేవ, లలితా సహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. గీతామందిరంలో వాసవీ మాతను దుర్గాదేవిగా అలంకరించారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహాలకు పూజలు చేశారు. ఆధ్యాత్మిక నృత్యాలు, భక్తి సంగీత కచేరీలు, సంకీర్తనలు, కోలాటం, చెక్క భజన, హరికథలు, నవరాత్రులపై సందేశాలు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నాల్గవ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహం వద్ద నిర్వహించిన పూజల్లో వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి దంపతులు, పాతనగరం లలితా పీఠంలో జరిగిన పూజల్లో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఎస్వీ మోహన్‌రెడ్డి దంపతులు

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు: 1.షేక్‌బాషా తండ్రి షేక్ రసూల్, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం: 76-111-46-92, శివరామకృష్ణ నగర్, కర్నూలు సిటీ & జిల్లా. 2.షేక్ షేక్షావలి, తండ్రి షేక్ నబీరసూల్, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం: ప్లాట్ నెం: 458, బిహెచ్ఎస్‌పి కాలనీ, కర్నూలు సిటీ & జిల్లా. 3.సయ్యద్ సాదిక్ తండ్రి సయ్యద్ మహమ్మద్ యాహియా, వృత్తి, ఇ.నెం: 11-84, పదకన్ స్ట్రీట్, గూడూరు గ్రామం & మండలం, కర్నూలు సిటీ & జిల్లా.

మా క్లయింట్లు అమ్మక ఒప్పందాన్ని బి.సి.ఖాసిం సాహెబ్, తండ్రి అబ్బాస్‌మియా, వృత్తి: మాజీ సైనికోద్యోగి, నివాసం: ఇ.నెం: 87/136-4-18బి, బృందావన్ నగర్, కర్నూలు సిటీ, కర్నూలు జిల్లా, ఆధార్ కార్డ్: 258272498054, మొబైల్: 8106446786 వారితో కుదుర్చుకున్నారు.

5.00 ఎకరాల భూమిని ఒక ఎకరానికి రూ.10,00,000/- (పది లక్షల రూపాయాలు మాత్రమే) ప్రతిఫలం వంతున రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయాలు మాత్రమే) మొత్తంతో కొనుగోలు చేయడానికి ఒప్పందం జరిగినది. ఆస్తి షెడ్యూల్‌లో వివరణ ఇవ్వబడినది. 30 సెప్టెంబర్ 2021న మా క్లయింట్లు అమ్మక ఒప్పందం ఎగ్జిక్యూట్ చేయించుకున్నారు మరియు అడ్వాన్స్ అమ్మక ప్రతిఫలంగా రూ.7,50,000/- చెల్లించారు. దీనికి ఇరువురూ సమ్మతిస్తూ, బి.సి.ఖాసిం సాహెబ్ షెడ్యూల్ భూమి (5 ఎకరాల సెంట్లు) అనుమతించిన స్వాధీనతను మా క్లయింట్లకు అప్పగించారు. ఒప్పందం తేది నుండి 7 నెలలలోగా అమ్మక వ్యవహారం పూర్తి చేయుటకు పార్టీలు అంగీకరించాయి. తరువాత బి.సి.ఖాసిం సాహెబ్ వివిధ తేదీలలో మా క్లయింట్ల నుండి వాయిదాలలో అదనపు అమ్మక ప్రతిఫలం స్వీకరించారు. తగినంత చెల్లింపును స్వీకరించిన తరువాత కూడా బి.సి.ఖాసిం సాహెబ్ ఆస్తిని మా క్లయింట్ల పేరున రిజిస్టర్ చేయుటలో విఫలమైనారు. తద్వారా ఒప్పందాన్ని ఉల్లంఘించారు. అందువలన, బి.సి.ఖాసిం సాహెబ్ ఒప్పందం ఉల్లంఘించిన కారణంగా, షెడ్యూల్ ఆస్తి రిజిస్ట్రేషన్‌కు వీలు కల్పించేందుకు న్యాయస్థానం ఖాతాలో మిగిలిన అమ్మక ప్రతిఫలం డిపాజిట్ చేయుటకు సిద్ధమై, గౌరవ న్యాయస్థానం సమక్షంలో చట్టబద్ధమైన ఆశ్రయం కోరుట మా క్లయింట్లకు తప్పనిసరి అయినది.

మూడవ పార్టీలకు హెచ్చరిక: బి.సి.ఖాసిం సాహెబ్ తండ్రి అబ్బాస్‌మియా (మాజీ సైనికోద్యోగి)తో షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ వ్యవహరించుటకు ప్రయత్నిస్తే న్యాయపరమైన పర్యవసానాలను ఎదుర్కొనవలసి ఉంటుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సంబంధిత పార్టీలు ఎవైనా వ్యవహారాలు కుదుర్చుకొనుటకు ముందు ఆస్తి యొక్క స్థితిని పరిశీలించుకోవలసిందిగా సూచించబడుచున్నారు.

ఆస్తి షెడ్యూల్: కర్నూలు జిల్లా, ఓర్వకల్లు సబ్ డివిజన్, బ్రాహ్మణపల్లి గ్రామం వద్ద గల సర్వే నెం: 178/ఏ పైకిలోని ఎకరాలు 5.00 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూములు మొత్తం. సరిహద్దులు: తూర్పు: సర్వే నెం: 178-1లోని మిగిలిన భూమి, పశ్చిమం: రామచంద్రరావు భూమి, ఉత్తరం: ప్రభుత్వ ప్లాట్, దక్షిణం: సర్వే నెం: 161లోని భూమి.

P.S.Rao & Associates, Lawyers, Kurnool. & Cell: 9346935341

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు: 1.షేక్‌బాషా తండ్రి షేక్ రసూల్, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం: 76-111-46-92, శివరామకృష్ణ నగర్, కర్నూలు సిటీ & జిల్లా. 2.షేక్ షేక్షావలి, తండ్రి షేక్ నబీరసూల్, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం: ప్లాట్ నెం: 458, బిహెచ్ఎస్‌పి కాలనీ, కర్నూలు సిటీ & జిల్లా. 3.సయ్యద్ సాదిక్ తండ్రి సయ్యద్ మహమ్మద్ యాహియా, వృత్తి, ఇ.నెం: 11-84, పదకన్ స్ట్రీట్, గూడూరు గ్రామం, మండలం, కర్నూలు సిటీ & జిల్లా.

మా క్లయింట్లు అమ్మక ఒప్పందాన్ని పి.రామచంద్రరావు, తండ్రి పి.వేణుగోపాల్‌రావు, వృత్తి: మాజీ సైనికోద్యోగి, R/o: 51-964-ఎ4-1, ఎల్‌ఐసి కాలనీ, కర్నూలు సిటీ, కర్నూలు జిల్లా, ఆధార్ కార్డ్: 861604249308, మొబైల్: 7989315797తో కుదుర్చుకున్నారు.

5.00 ఎకరాల భూమిని ఒక ఎకరానికి రూ.10,00,000/- (పది లక్షల రూపాయాలు మాత్రమే) ప్రతిఫలం వంతున రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయాలు మాత్రమే) మొత్తంతో కొనుగోలు చేయడానికి ఒప్పందం జరిగినది. ఆస్తి షెడ్యూల్‌లో వివరణ ఇవ్వబడినది. 30 సెప్టెంబర్ 2021న మా క్లయింట్లు అమ్మక ఒప్పందం ఎగ్జిక్యూట్ చేయించుకున్నారు మరియు అడ్వాన్స్ అమ్మక ప్రతిఫలంగా రూ.7,50,000/- చెల్లించారు. దీనికి ఇరువురూ సమ్మతిస్తూ, పి.రామచంద్రరావు షెడ్యూల్ భూమి(5ఎకరాల సెంట్లు) అనుమతించిన స్వాధీనతను మా క్లయింట్లకు అప్పగించారు. ఒప్పందం తేది నుండి 7 నెలలలోగా అమ్మక వ్యవహారం పూర్తి చేయుటకు పార్టీలు అంగీకరించాయి. తరువాత పి.రామచంద్రరావు వివిధ తేదీలలో మా క్లయింట్ల నుండి వాయిదాలలో అదనపు అమ్మక ప్రతిఫలం స్వీకరించారు. తగినంత చెల్లింపును స్వీకరించిన తరువాత కూడా పి.రామచంద్రరావు ఆస్తిని మా క్లయింట్ల పేరున రిజిస్టర్ చేయుటలో విఫలమైనారు. తద్వారా ఒప్పందాన్ని ఉల్లంఘించారు. అందువలన, పి.రామచంద్రరావు ఒప్పందం ఉల్లంఘించిన కారణంగా, షెడ్యూల్ ఆస్తి రిజిస్ట్రేషన్‌కు వీలు కల్పించేందుకు న్యాయస్థానం ఖాతాలో మిగిలిన అమ్మక ప్రతిఫలం డిపాజిట్ చేయుటకు సిద్ధమై, గౌరవ న్యాయస్థానం సమక్షంలో చట్టబద్ధమైన ఆశ్రయం కోరుట మా క్లయింట్లకు తప్పనిసరిఅయినది.

మూడవ పార్టీలకు హెచ్చరిక: పి.రామచంద్రరావు తండ్రి పి.వేణుగోపాలరావు, వృత్తి: మాజీ సైనికోద్యోగితో షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ వ్యవహరించుటకు ప్రయత్నిస్తే న్యాయపరమైన పర్యవసానాలను ఎదుర్కొనవలసి ఉంటుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సంబంధిత పార్టీలు ఎవైనా వ్యవహారాలు కుదుర్చుకొనుటకు ముందు ఆస్తి యొక్క స్థితిని పరిశీలించుకోవలసిందిగా సూచించబడుచున్నారు.

ఆస్తి షెడ్యూల్: పట్టా నెం: 393, పాస్ బుక్ నెం: 795468, 219219, 180366 ప్రకారం కర్నూలు జిల్లా, ఓర్వకల్లు సబ్ డివిజన్, బ్రాహ్మణపల్లి(కాల్వ) గ్రామం వద్ద గల సర్వే నెం: 178/1పైకి (సబ్ డివిజన్ సర్వే నెం: 178/1ఎ)లో ఎకరాలు 5.00 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూములు మొత్తం. సరిహద్దులు: తూర్పు: ఖాసిం సాహెబ్ భూమి, పశ్చిమం: సర్వే నెం: 177/సిలోని భూమి, ఉత్తరం: ప్రభుత్వ ప్లాట్, దక్షిణం: సర్వే నెం: 161లోని భూమి.

P.S.Rao & Associates, Lawyers, Kurnool. & Cell: 9346935341

నిమజ్జనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

కర్నూలు కల్చరల్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా విశేష పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన వేడుక ఈనెల 13వ తేదీ ఆదివారం తుంగభద్రా నది తీరంలోని సంకల్ బాగ్ దుర్గాఘాట్‌లో జరగనుంది. దుర్గామాత విగ్రహాల నిమజ్జనోత్సవ సమితి, గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో దుర్గాఘాట్‌లో జరిగే కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి సుమారు 120 విగ్రహాలు శోభాయాత్రగా దుర్గా ఘాట్‌కు చేరుకోనున్నాయి. మహిళలు బోనాలు, కలశాలతో యాత్రలో పాల్గొననున్నారు. సాయంత్రం 5 గంటలకు అతిథులు గంగమ్మకు పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని ప్రారంభిస్తారు. దుర్గమ్మ విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఘాట్ వద్ద ప్రధాన వేదిక, క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఫ్లడ్‌లైట్లు, రంగు రంగుల విద్యుత్ దీపాలు, సాంస్కృతిక ప్రదర్శనల వేదిక, స్వాగత ద్వారాలను సిద్ధం చేశారు. రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. నిమజ్జన ఘాట్ వద్ద ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- నిర్ణీత ప్రదేశం వరకే డీజేలకు అనుమతి
- టూటౌన్ సీఐ నాగరాజరావు వెల్లడి

కర్నూలు (అగ్రికల్చర్): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఈనెల 13న నిర్వహించనున్నట్లు టూటౌన్ సీఐ నాగరాజరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు మొదటి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. దుర్గామాత విగ్రహాలు ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు ముగించుకుని బయలుదేరాలని సూచించారు. ప్రధానంగా డీజే సౌండ్, ఎక్కువ శబ్దాన్ని కలిగించే పరికరాలను నిర్ణీత ప్రదేశం వరకే అనుమతించడం జరుగుతుందన్నారు. నిమజ్జనం రూట్‌లో ఆసుపత్రి ఉన్న దృష్ట్యా డీవీఆర్ లాడ్జి వరకు, పాతబస్టాండ్ కొండారెడ్డిబురుజు వరకు, సుంకేసుల రైల్వే బ్రిడ్జి వరకు మాత్రమే అనుమతించబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శక్తికి ప్రతీక దసరా



మాట్లాడుతున్న వీహెచ్‌పీ ఏపీ సంఘటన కార్యదర్శి జి. శ్రీనివాసరెడ్డి

కర్నూలు కల్చరల్: శక్తికి ప్రతీక దసరా పండుగ అని విశ్వ హిందూ పరిషత్ ఏపీ సంఘటన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఏక్యాంప్ మాంటిస్సోరి పాఠశాలలో ఆర్ఎస్ఎస్ దసరా ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1925లో దసరా పర్వదినాన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభమైందన్నారు. అనాదిగా మనదేశంలో చెడు మీద మంచి సాధించిన విజయ పరంపరకు విజయ దశమి ఉత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మోడరన్ ఐ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు రాజశేఖర్ అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలక్ డాక్టర్ వాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీని పటిష్టం చేయండి

కర్నూలు(సెంట్రల్): భారత కమ్యూనిస్టు పార్టీ ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు కె.జగన్నాథం, ఎస్.మునెప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో కర్నూలు రూరల్ మండల కమి టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో కమిటీలు, అను బంధ సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటాలుచేసి ప్రజల మన్నలు పొందాలని సూచించారు. రైతు సమస్యలపై నిత్యం పోరాటాలు చేయాలన్నారు. రైతు సంఘం మండల గౌరవాధ్యక్షుడు మహేష్, మండల కార్యదర్శి బి.సురేంద్ర మాదవ్, నాయకులు బి.కృష్ణనాయక్, రబీయా, హరికృష్ణ, గురు, శ్రీరాములు గౌడ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్



కార్మికులకు నూతన వస్త్రాలను అందజేస్తున్న ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి

కర్నూలు (టౌన్): విజయవాడ వరదల్లో నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు ప్రశంసనీయమని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నగర పాలకలోని తన కార్యాలయంలో.. గత నెలలో వరద సహాయక పనుల్లో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులకు విజయవాడ నగరపాలక సంస్థ నూతన వస్త్రాలు పంపిణీ చేసింది. వాటిని ఆయన పారి శుద్ధ్య కార్మికులకు అందజేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, వలీ, అనిల్ పాల్గొన్నారు.